www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 1 జూన్ 2024



ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ.1.5 కోట్లు విరాళం

ప్రజాశక్తి - తిరుపతి సిటి

హైదరాబాద్‌కు చెందిన అక్షత్ గ్రీన్‌టెక్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున వివేక్ కైలాస్, విక్రమ్ కైలాస్ కుటుంబ సభ్యులు టీటీడీ ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్‌కు రూ.1.5 కోట్లు విరాళంగా ఇచ్చారు. ఇందుకు సంబంధించిన డీడీని దాతలు శుక్రవారం తిరుమలలోని ఈవో బంగ్లాలో టీటీడీ ఈవో ఏవి.ధర్మారెడ్డికి అందజేశారు.

- పెట్టు'బడుల' సీజన్ ప్రారంభం
- తల్లుల్లో ఫీజుల బెంగ
- రైతుల్లో పెట్టుబడుల చింత

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

'అమ్మో ఏప్రిల్ ఒకటో తేదీ' రోజులు పోయాయి.. ప్రస్తుతం జూన్ వస్తే జేబు ఖాళీ అయ్యే పరిస్థితి నెలకొంది. విద్యార్థుల స్కూలు, కాలేజీ ఫీజులకు తోడు ఖరీఫ్ సీజన్ నిమిత్తం పెట్టుబడుల కోసం రైతుల వెతుకులాట ప్రారంభం అవుతుంది. ఓ వైపు విద్యా సంవత్సరం..మరో వైపు ఖరీఫ్ సీజన్ ఒకే సారి ప్రాంభం కావడంతో అన్ని కుటుంబాలపై ఏదో ఒక రూపంలో ఖర్చుల భారం పడే పరిస్థితి నెలకొంది.

తల్లుల్లో ఫీజుల బెంగ

వేసవి సెలవులు ముగింపు దశకు వచ్చేశాయి. మరో 11 రోజుల్లో పాఠశాలలు, కాలేజీలు తెరచుకోనున్నాయి. శ్రీకాళహస్తిలో అయితే ఇప్పటికే ప్రవేటు పాఠశాలల్లో అడ్మిషన్లు షురూ అయ్యాయి. చాలా ప్రైవేటు స్కూళ్ళలో తరగతులు ప్రారంభమైనట్లు సమాచారం. నారాయణ, శ్రీచైతన్య లాంటి కార్పొరేట్ స్కూళ్ళలో అయితే బేబీ క్లాసు, ఎల్కేజీ తరగతులకే రూ.25 నుంచి రూ.30 వేలు దాకా ఫీజులు రూపంలో వసూళ్లు చేస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. ఇక 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఫీజులు సంగతి చెప్పనక్కర్లేదు. ఆపై యూనీ ఫామ్, పుస్తకాలు, బస్సు రవాణా ఫీజులు సరే సరి. ఈ లెక్కన ఒక్కో విద్యార్థిపై ఏడాదికి రూ.50 వేలకు పైనే ఖర్చు అవుతుంది. తిరుపతి జిల్లా వ్యాప్తంగా 3041 పాఠశాలలు ఉండగా, ఇందులో 670 ప్రయివేటు పాఠశాలలు ఉన్నాయి. దాదాపు అన్ని ప్రైవేట్ స్కూళ్ల నుంచి తల్లిదండ్రులకు ఫీజులు కట్టాలని ఫోన్లు చేస్తూ ఒత్తిడి కాల్స్ వస్తున్నట్లు సమాచారం. దీంతో తల్లిదండ్రులు అప్పో సప్పో చేసి పిల్లలు ఫీజులు కట్టేందుకే మొగ్గు చూపుతున్నారు. ఫీజుల మోతతో తల్లితండ్రులపై మోయలేని భారం పడుతోంది. ప్రభుత్వం ఫీజురీయింబర్స్మెంట్, అమ్మ ఒడి లాంటి పథకాలు ఇస్తున్నా ఇవి పెరిగిన పుస్తకాలు, ఫీజులు ధరలకు ఏ మూలకూ సరిపోని పరిస్థితి. ఇక ఇంజినీరింగ్ చదివే విద్యార్థులకు అయితే వారు చదివే కళాశాలలను బట్టి రూ.3 లక్షల వరకు ఫీజులు సమర్పించుకోవాల్సిన వైనం. నీట్, జేఈఈ మెయిన్స్ అంటూ అదనంగా ఫీజులు గుంజేస్తున్నారు. ఉన్న వారికి ఇది పెద్ద సమస్య కాకున్నా సామాన్యులు, నిరుద్యోగులకు పెనుభారంగానే ఉండనుంది.

పంటలకు పెట్టుబడి 'భారం'

జూన్ మాసం ప్రారంభమైతే ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతుంది. నైరుతి రుతుపవనాల కారణంగా తిరుపతి జిల్లా వ్యాప్తంగా ఇటీవల ఓ మోస్తారు వర్షాలు కురుస్తున్నాయి. జూన్‌లో సమద్ధిగా వర్షాలు పడే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ చెప్తుండడంతో రైతులు ఖరీఫ్ సాగుకు భారీగా సమాయత్తమవుతున్నారు. దీంతో రైతులు పొలంలో వేసవి దుక్కులు దున్నే పనుల్లో నిమగ్నమయ్యారు. అయితే డిమాండ్ మేరకు జిల్లా లో వేరుశెనగ, పచ్చి రొట్ట విత్తనాలను ప్రభుత్వం ఇప్పటి వరకు పంపిణీ చేయలేదు. దీంతో చేతిలో చిల్లి గవ్వ లేకున్నా రైతులు శెనగ విత్తనాలను అప్పు చేసి కొంటున్నారు. మార్కెట్లో 30 కేజీ ల వేరుశనగ బస్తా రూ.4 వేలు ఉంది. అయితే రైతు పండించిన శెనక్కాయ బస్తా కేవలం రూ. 2400 ఉండటం విచారకరం. వరి సాగుకు ఎకరాకు రూ.30 వేలు, శెనగ సాగుకు రూ.45 వేలు దాకా పెట్టుబడి ఖర్చు అవుతోంది. ఈ క్రమంలో రైతు భరోసా, ఇన్పుట్ సబ్సిడీ ల పేరిట సర్కారు నుంచి రైతుకు అందుతున్న పెట్టుబడి సాయం అంతంతమాత్రమే. ఈ మధ్య రాష్ట్ర ప్రభుత్వం పంటలకు ఇన్పుట్స్ సబ్సిడీ అందించినా అది నామమాత్రమే. ఇలా ఎటు చూసినా జూన్ మాసంలో సామాన్యులకు పెట్టు'బడులు' ఖర్చు తడిచి మోపెడవుతున్న పరిస్థితి కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం పెట్టుబడి రాయితీ కింద ఎకరాకు రూ.20వేలు రైతుకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

రైతును ఆదుకోవాలి: మురళి, రైతు, నెలబల్లి

ఎన్ని ప్రభుత్వాలు మారుతున్నా రైతును ఆదుకునే చొరవ తీసుకోవడం లేదు. కనీసం రాయితీపై విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు కూడా ఇవ్వడం లేదు. సీజన్‌కు ముందు పెట్టు బడి సాయం అందిస్తే రైతుకు అండగా ఉంటుంది.

ఉపాధి పనుల్లో 'వెలివేత'

మహిళ ఆత్మహత్యాయత్నం
ఊరూరు ఒక్కటే 'చేతబడి'కి వత్తాసు
అభ్యుదయ కుటుంబంపై కక్షసాధింపు
ఉన్నతాధికారులకు పట్టని పరమాలపల్లె ఘటన

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

తాంత్రిక పూజలను అడ్డుకున్నాడనే అక్కస్సుతో అంబేద్కరిస్టు బాలరాజు కుటుంబాన్ని ఊరినుంచి వెలేసిన ఘటన తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం పరమాలపల్లిలో జరిగిన సంగతి తెలిసిందే. కాగా అదే అంబేద్కరిస్టు కుటుంబాన్ని ఉపాధి హామీ పనుల నుంచి కూడా ఆ ఊరి జనం వెలేసిన ఘటన గురువారం వెలుగు చూసింది. వివరాల్లోకి పోతే ... పరమాలపల్లికి చెందిన బాలరాజు ఆర్టీసీ డ్రైవర్‌గా, ప్రజా గాయకుడిగా, అంబేద్కరిస్టుగా తన సేవలను అందిస్తున్నారు. ఈ క్రమంలో గత ఏడాది అక్టోబర్ నెలలో పరమాలపల్లిలో జరుగుతున్న తాంత్రిక పూజలను అడ్డుకున్నాడనీ, గ్రామ పెద్దలపై కేసులు పెట్టాడనే నెపంతో బాలరాజును ఆ గ్రామం వెలేసింది. అప్పట్లో 'ప్రజాశక్తి' ఈ ఘటనను ప్రత్యేకంగా ఇచ్చింది. ఈ క్రమంలో ఊరు బయటే ఉంటూ దీనిపై బాలరాజు న్యాయపోరాటం చేస్తూ ఉన్నాడు. అయితే ఈనెల 27వ తేదీ నుంచి పరమాల పల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులు జరుగుతున్నాయన్న సమాచారంతో బాలరాజు భార్య పద్మ పనులు జరిగే చోటుకు వెళ్ళింది. అయితే ఆ ఊరి ఉపాధి కూలీలు బాలరాజు భార్య పద్మ పనులు చేస్తే తాము ఇంటికి వెళ్లి పోతామన్నారు. బాలరాజు కుటుంబం గ్రామం విధించిన రూ. లక్ష జరిమానా కట్టడంతోపాటు బహిరంగ క్షమాపణలు చెబితేనే ఉపాధి పని చేసుకునేందుకు అంగీకరిస్తామని తెగేసి చెప్పారు. దీనికి పద్మ అంగీకరించక పోవడంతో ఉపాధి కూలీలు పనులు మానేసి ఇళ్లకు తిరిగి వెళ్ళిపోయారు. అప్పటినుంచి పనులను వాయిదా వేస్తూ వస్తున్న క్షేత్ర సహాయకుడు గురువారం తిరిగి ఉపాధి పనులను ప్రారంభించాడు. విషయం తెలుసుకున్న బాలరాజు భార్య పద్మ ఉపాధి పనుల వద్దకు వెళ్ళింది. తాను పని చేసుకుంటాననీ, పని చూపాలంటూ క్షేత్ర సహాయకుడిని అర్థించింది. అయితే అక్కడే ఉన్న తక్కిన ఉపాధి కూలీలు ఆమె పనిచేస్తే తాము ఇళ్లకు వెళ్లిపోతామని చెప్పడంతో తీవ్ర మనస్థాపానికి గురైన పద్మ ఉపాధి హామీ పనులు జరుగుతున్న చోటే నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్య ప్రయత్నం చేసింది. విషయం తెలుసుకున్న ఆమె భర్త బాలరాజు 108 సాయంతో ఆమెను చికిత్స నిమిత్తం శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో తరలించారు. ప్రస్తుతం ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఆధునిక యుగంలో అనాగరికతను దాటి నాగరికత కొత్త పుంతలు తొక్కుతున్న ఈ రోజుల్లో కూడా తాంత్రిక పూజలు, చేతబడులు చేయించడం, వాటిని అడ్డుకున్న వ్యక్తులను ఊరి నుంచి వెలివేయడం.. అంతేకాకుండా ఉపాధి హామీ పనుల నుంచి కూడా వెలి పెట్టడం చూస్తుంటే సభ్య సమాజం ఎటు పోతుందో అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ స్పందించి సమాజంలో పరమాలపల్లి లాంటి సంఘటనలు పునరావతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభ్యుదయవాదులు కోరుతున్నారు.

90 శాతం రాయితీతో విత్తనాలివ్వాలి

రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

ఖరీఫ్-2024లో రైతుల డిమాండ్‌ను బట్టి వారికి అవసరమైన విత్తనాలను 90 శాతం రాయితీతో సరఫరా చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్‌లో శుక్రవారం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నీరుగార్చాయని మండిపడ్డారు. 2023 ఖరీఫ్‌లో తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు తీవ్రంగా నష్టపోయారనీ, వారిని ఆదుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి చర్యలూ తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాతావరణ శాఖ సమాచారం మేరకు ఈ సారి జూన్ మాసంలోనే వర్షాలు సమద్ధిగా పడే అవకాశాలు ఉండడంతో ప్రతి ఎకరాకూ సాగునీరు అందేలా రాష్ట్ర ప్రభుత్వం ఇరిగేషన్ కార్యకలాపాలను ముమ్మరం చేయాలని కోరారు. పంట కాలువలు, వరవ కాలువలను యుద్ధ పాతిపదికన మరమ్మత్తులు చేసి ఖరీఫ్ ఆయకట్టుకు నీరందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా ఖరీఫ్ పంటల యాజమాన్యం పై వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు రైతులకు సలహాలు, సూచనలు అందజేయాలన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల కారణంగా రైతాంగం నష్టపోకుండా వాటిని సరఫరా చేస్తున్న ప్రైవేటు ఫెర్టిలైజర్ దుకాణాలపై ఆకస్మిక దాడులు చేసి నకిలీలను అరికట్టాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి జనార్ధన్, జిల్లా ప్రధాన కార్యదర్శి హేమలత, నాయకులు రంగయ్య, బాల గురవయ్య, ముని శంకర్, శంకరయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వడ్డికాల్వ సమీపంలో ఉపాధి హామీ పనులను పరిశీలిస్తున్న పిడి శ్రీనివాస్ ప్రసాద్

ఉపాధిలో అక్రమాలకు పాల్పడితే చర్యలు : పీడీ

ప్రజాశక్తి -రామచంద్రాపురం

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో సిబ్బంది అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తప్పవని తిరుపతి జిల్లా డ్వామా పథక సంచాలకులు శ్రీనివాస ప్రసాద్ హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని సికేపల్లి, మిట్ట కండ్రిగ, కుప్పం బాదురు, రాయల చెరువు పేట గ్రామాలలో ఉపాధి హామీ పనులను ఆయన తనిఖీ చేశారు. ఉపాధి హామీ పనులు చేసే పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించాలని క్షేత్ర సహాయకులను ఆదేశించారు. మస్టర్లను తనిఖీ చేసి కూలీల హాజరు శాతాన్ని పరిశీలించారు. ఉపాధి పనులు చేసిన కూలీలకు వేతన రశీదులు. వేతనాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ పనులను కూలీలే చేస్తున్నారా..... లేక బినామీలు చేస్తున్నారా...... అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు రోజుకి రూ.300 గిట్టుబాటు అయ్యేలా పనులు చేయించాలని క్షేత్ర సహాయకులు, సాంకేతిక సహాయకులను ఆదేశించారు. ఉపాధి హామీ పనులు కోరిన ప్రతి ఒక్కరికీ పనులు కల్పించాలని లేకపోతే క్షేత్ర సహాయకులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఏపీఓహంస వేణి పాల్గొన్నారు.

ఈసారి కౌంటింగ్ 'టెన్షన్'

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

శానా సేపుటి నించి సూస్త ఉండా యాందబ్బ ఈడు సేతులు ఎనక్కి కట్టుకున్నాడు.. బిరి బిరీన ముందుకు పోతాడు.. మళ్లీ ఎనక్కి ఒస్తా ఉండాడు పక్క సూపులు సూస్తా ఉండాడు.. మెడకాయ పైకి కిందకీ ఊపతా ఉండాడు అమాస అయితే ఏదో తిక్క సేస్టాలు అనుకోవాల అదీ కాక పోయే యాందబ్బా... ఒరే సెంద్రిగా యాంజేస్తా ఉండావురా.. అహహా ఒరే నీ పాసుగూల అదా ఇసయం..? నీకే గాదురా అందరికీ టెన్షన్ గానే ఉండాది. 15 దినాలకు ముందు కాండేట్లు... పార్టీ ఓళ్లు... ఓట్లేసినోళ్ళు అందురూ టెన్షన్ బడ్డారు. ఓళ్ల ఓళ్ల పన్లో బడి మర్సి పొయ్యిండ్ల. నాలుగు దినాల్లో రిజల్సు ఒస్తా ఉండ్ల. మొన్న ఇంటరోళ్ళకి... నిన్న పదోళ్ళకి కూడ రిజల్సు ఒచ్చిండ్ల. అదే ఇదంగా పార్టీ లోళ్ళకు గూడ రిజల్సు ఒస్తాయి. ఇప్పుడు టెన్షన్ పడితే ఎట్టరా అల్లుడు. పెజలు ఎప్పుడో తీర్పు ఇచ్చేసినారు. 4 తేదీ నాడు బయటికి ఒస్తాది. కొన్ని కేసుల్లో జడ్జీలు తీర్పు రిజర్వ్ అంటారు. టెన్షన్ తగ్గినాక తీరిగ్గా ఇవరిస్తారు. ఆ మాదిర్తో పెజలు సగం రేత్రి దాక ఉండి 15 దినాలకు ముందే సారిత్రిక తీర్పు ఇచ్చిండ్ల. ఆ తీర్పు ఒస్తా ఉండాది... ఎవురికి మంచో.. ఎవురికి సెడ్డో తెలస్తాది. పెజలు గెల్సినారా.. నాయకులు గెల్సినారా తెలస్తాది. అప్పిటి దాక టెన్సన్ పడబాక. ముదురెండ కాస్తా ఉండాది. టెన్సన్ పడినావనుకో నేరుగా పైకి పోతావ్. సెరువు కాడ కానగ సెట్టు కిందకి బొయ్యి పైగుడ్డేసి పొడుకోబో.

కౌంటింగ్‌కు పోలీస్ శాఖ సన్నద్ధం

మీడియాతో అర్బన్ ఎస్‌పి హర్షవర్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి- తిరుపతి సిటీ

ఎన్నికల కౌంటింగ్‌కు పోలీస్ శాఖ సన్నద్ధంగా ఉందని, పోలింగ్ రోజు జరిగిన గొడవలకు సంబంధించి ఇప్పటికి 57 మందిపై రౌడీ షీట్ ఓపెన్ చేశామని తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రెడ్డి తెలిపారు. స్థానిక పోలీస్ అతిథి గహంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఓట్లు లెక్కింపు రోజు ఎలాంటి ఇబ్బందులూ జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల కౌంటింగ్‌కు 2540 మంది పోలీసులు, మూడు అదనపు బలగాలతో భారీ బందోబస్తు ఉంటుందన్నారు. 144 సెక్షన్ అమలులో ఉన్నందున ప్రజలెవ్వరూ గుమికూడకూడదు అని సూచించారు. ఎన్నికల తదనంతర అల్లర్ల నేపథ్యంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు, రూల్స్ అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. జూన్ 4న ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో తిరుపతిలో ట్రాఫిక్ మళ్లింపు చేపట్టామన్నారు. ఎన్నికల సిబ్బందికి యూనివర్సిటీలో ప్రత్యేకంగా పార్కింగ్ ఏర్పాటు, కౌంటింగ్ ఏంజెంట్లుకు సీతమ్మ రోడ్ దగ్గర పార్కింగ్, సిబ్బందికి, ఏజెంట్లకు పార్కింగ్ నుండి కౌంటింగ్ కేంద్రానికి బస్సులు ఏర్పాటు చేసామన్నారు. వాహనాల్లో వచ్చే అభ్యర్థులు ఇతరులను తీసుకురాకూడదని విజ్ఞప్తి చేశారు. కౌంటింగ్ రోజు సంబరాలకు అనుమతి లేదు. మద్యం సేవించి కౌంటింగ్ కు వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల తర్వాత ఇప్పటి వరకు 589 మందిని బైండోవర్ చేశామని, అల్లర్లు గొడవలకు ఆస్కారం లేకుండా మూడంచెల భద్రతను ఏర్పాటు చేశామన్నారు. పోలీసులకు రాజకీయ పార్టీ నాయకులు, ప్రజలు సహకరించాలని కోరారు.

కౌంటింగ్ జాగ్రత్తగా నిర్వహించాలి : అదితిసింగ్

సార్వత్రిక ఎన్నికలు - 2024 ప్రక్రియలో భాగంగా జూన్ 4వ తేదీన నిర్వహించే ఎన్నికల ఓట్ల లెక్కింపుకు విధులు జాగ్రత్తగా నిర్వహించాలని తిరుపతి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అదితి సింగ్ అన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సిబ్బందికి శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదితి సింగ్ మాట్లాడుతూ జూన్ 4 వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికలు- 2024 ఓట్ల లెక్కింపు లో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా సజావుగా జరిగేందుకు ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రత్యేకంగా టీమ్లు ఏర్పాటు చేశామని అన్నారు. వారందరూ వారి విధులను నిబద్ధతతో నిర్వహించాలని అన్నారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయంలో పార్లమెంటు, అసెంబ్లీ కి సంబంధించిన కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని అన్నారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు నిర్దేశిత సమయం ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం అవుతుందని అన్నారు. విధులు కేటాయించబడిన వారందరూ ఉదయం ఆరు గంటలకే కౌంటింగ్ కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ప్రాంగణంలోకి వాహనాల అనుమతి ఉండదని కౌంటింగ్ విధులు కేటాయించిన అందరికీ మెయిన్ గేటు నుంచి కౌంటింగ్ సెంటర్ వరకు బస్సును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. భద్రత చర్యల్లో భాగంగా కౌంటింగ్ కేంద్రాల వద్ద బారికేడ్లు ఏర్పాటు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, ఎన్నికల ట్రైనింగ్ ఆఫీసర్ చంద్రమౌళి, తహసీల్దార్ నారాయణ రెడ్డి, మేనేజర్ చిట్టిబాబు, ఆర్ఓ సేతుమాధవ్, డి.టి. జీవన్, తదితరులు పాల్గొన్నారు.

నరేంద్రమోడీవి పగటి కలలు : కె.నారాయణ

ప్రజాశక్తి - తిరుపతి సిటి

'ఏపీలో జగన్ వై నాట్ 175 అంటున్నట్లే... కేంద్రంలో నరేంద్రమోడీ వై నాట్ 400 అంటున్నారు. ఇవి మోడీ పగటి కలలు మాత్రమే. కేంద్రంలో నరేంద్రమోడీ మళ్లీ అధికారంలోకి రావడం కల్ల. మోడీ అధికారం కోల్పోతే ఎన్డీయే నుంచి మొదట బయటకు వచ్చే వ్యక్తి టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు. ఆయన బయటకు రావడాన్ని మేము స్వాగతిస్తాం. చంద్రబాబు ఇపుడు తప్పు చేశారు. అది శాశ్వతం కాకూడదని కోరుకుంటున్నా' అని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె. నారాయణ అన్నారు. సార్వత్రిక ఎన్నికలు ముగిసిన సందర్భంగా సీపీఐ అభ్యర్థి పి.మురళి కోసం ప్రచారంలో పాల్గొన్న వారికి తిరుపతి నగరం బైరాగపట్టెడలోని గంధమనేని శివయ్య భవన్ లో శుక్రవారం ఆతిథ్య సభ నిర్వహించారు. ఈ సభకు నారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఉత్తర భారతదేశంలో బీజేపీ ఓడిపోతుందని ఆ పార్టీ నేతలకు స్పష్టంగా తెలుసన్నారు. అయినా ప్రజల్లో భ్రమ కల్పించడానికి మోడీ అలా చెప్పాడన్నారు. దక్షిణ భారతదేశంలో బీజేపీకి సీట్లు రావన్నారు. మోడీకి సీట్లు రావాలంటే పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లో పోటీ చేయాలని ఎద్దేవా చేశారు. ఎన్నికల ప్రచారం ముగియడంతో ప్రధానమంత్రి మోడీ ప్రస్తుతం కన్యాకుమారికి వెళ్లి ధ్యానం చేస్తున్నారన్నారు. దేశంలో పాలన గాలికి వదలి మోడీ తిరుగుతున్నాడన్నారు. ఏపీలో జగన్మోహన్ రెడ్డి పాజిటివ్ మైండ్ తో ఉండి ఉంటే రాష్ట్రం అభివద్ధి చెందేదన్నారు. జగన్ నెగిటివ్ మైండ్ తో ఉండటం వలనే ఏపీకి ఈ దుస్థితి ఏర్పడిందని అభిప్రాయపడ్డారు. సీపీఎం జిల్లా కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ బీజేపీలో చేరితే పరిశుద్ధుడు... లేకపోతే అవినీతి పరుడనే ముద్ర వేస్తున్న మోడీ విధానాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. చిన్న బిడ్డలు తాగే పాలపై కూడా జీఎస్టీ వేసిన ఘనత మోడీకే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మాంగటి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ... తిరుపతిలో పోటీ చేసిన ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాసులు, ఎంపీ అభ్యర్థి వెలగనపల్లి వరప్రసాద్ రాత్రికి రాత్రే పార్టీ మార్చేసి సీట్లు తెచ్చుకున్నారన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు, సీపీఐ జిల్లా కార్యదర్శి పి.మురళి, నాయకులు టి.జనార్ధన్, చిన్నం పెంచలయ్య, సుబ్రమణ్యం, లక్ష్మి, బుజ్జి, మాధవ్ పాల్గొన్నారు.

ఎస్వీ జూపార్కుకు తోడేళ్లు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

శ్రీ వెంకటేశ్వర జంతుప్రదర్శనశాలకు బెంగుళూరు బన్నారగట్ట జంతు ప్రదర్శనశాల నుండి రెండు ఆడ మగ తోడేళ్లను జూ అధికారులు తీసుకొచ్చారు. ఏనిమల్ ఎక్స్ఛేంజి స్కీంలో వీటిని ఎస్వీ జూకు తీసుకొచ్చినట్టుగా క్యూరేటర్ సెల్వం చెప్పారు. దాదాపు 45 రోజులకు పైగా వీటిని పరిశీలనలో ఉంచి తరువాత సందర్శకుల కోసం ఎన్‌క్లోజర్‌లో విడిచి పెడుతామని అధికారులు తెలిపారు.

'పొగాకు' వ్యసనానికి బలికావద్దు..!

ప్రజాశక్తి - తిరుపతి సిటి

పొగాకు దూరంగా ఉండటం ఉత్తమమని, తొలుత ఫ్యాషన్‌గా మొదలై, ఆ తరువాత అలవాటుగా మారి మానసికంగా మనిషిని కుంగదీస్తుందని వక్తలు ఉద్ఘాటించారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినం పురస్కరించుకుని స్విమ్స్‌లో రోగులకు అవగాహన కల్పించారు. మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్, ఉప కులపతి ఆర్వి కుమార్, అల్లాడి మోహన్, హరికృష్ణ తదితరులు జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పొగాకు వాడకం వల్ల ఊపిరితిత్తులు పాడై గుండెజబ్బులు, పక్షవాతం, రక్తప్రసరణం ఆగిపోతుందని, క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

'నారాయణద్రి'లో 4కె వాక్

ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆస్టర్ నారాయణద్రి హాస్పిటల్ ఆధ్వర్యంలో 4కె వాక్ నిర్వహించారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం మే 31న ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏటా నిర్వహిస్తారు. శుక్రవారం స్థానిక కులశేఖర్ అల్వార్ పడి రోడ్డు నుండి తిమ్మనాయుడు పాలెం వరకు జరిగిన కార్యక్రమానికి తిరుపతి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ యు శ్రీహరి ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అస్టర్ నారాయణద్రి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సునంద కుమార్ రెడ్డి, సిఓఓ శ్రీధర్, సిబ్బంది, డీపీఎంఓ శ్రీనివాసులు, డాక్టర్ పద్మావతి పాల్గొన్నారు.

అభినందన సభలో ప్రసంగిస్తున్న కె.నారాయణ

చేతి బోర్లకు మరమ్మతులు

చేతి బోర్లకు మరమ్మతులు చేయిస్తున్న సర్పంచ్ మోహన ప్రియ

ప్రజాశక్తి - తిరుపతి డెస్క్: ఏర్పేడు మండలం ఎండీ పుత్తూరు హరిజన వాడలో రెండు చేతి బోర్లు మరమ్మతులకు గురయ్యాయని ఆ గ్రామ ప్రజలు సర్పంచ్ మోహన ప్రియకు తెలిపారు. వెంటనే స్పందించిన సర్పంచ్ బోర్ల మరమ్మ తులకు కావలసిన పైపులు, పుట్‌బాల్, తదితర కొత్త సామగ్రిని తెప్పించి మెకానిక్ ద్వారా మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మోహన్ ప్రియ మాట్లాడుతూ ఎండ తీవ్రతకు గ్రామంలో నీటి ఎద్దడి నివారణకు తన వంతు కృషి చేశానని తెలిపారు. బోర్ల వద్ద పరిశుభ్రంగా ఉంచుకుని దుస్తులు శుభ్రం చేయడం, తదితర పనులు చేయకూడదని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పద్మమ్మ పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి - గూడూరు టౌన్: గూడూరు రెండవ పట్టణ పరిధిలోని అడివయ్య కాలనీలోని గాడ్ గ్రేస్ సొసైటీ వృద్ధాశ్రమంలో శ్రీ కృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో మయూరి శ్యామ్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం అలవరచుకోవాలన్నారు. యువత సేవా కార్యక్రమాలు వైపు దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూరపాటి రవీంద్ర బాబు, ఆశ్రమ నిర్వాహకులు బాషాజాన్ పాల్ పాల్గొన్నారు.

సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - గూడూరు టౌన్: మండలంలో సబ్సిడీపై లభించే పచ్చిరొట్ట విత్తనాలు రైతులకు అందుబాటులో వున్నాయని, రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని గూడూరు మండల వ్యవసాయ అధికారి వి రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గూడూరు మండలంలోని 17 రైతు భరోసా కేంద్రాలకు 310 క్వింటాళ్ల జీలగ, 156 క్వింటాళ్ల పిల్లి పెసర 60 క్వింటాళ్ల జనుములు వచ్చాయని కావలసిన రైతులు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డుతో బయో మెట్రిక్ ద్వారా వారి వారి రైతు భరోసా కేంద్రాలలో ఈ పచ్చి రొట్ట విత్తనాలను పొందవచ్చునని వారు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయ శాఖ 50 శాతం రాయితీపై ఈ విత్తనాలను సరఫరా చేస్తోందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తిరుపతి డెస్క్: వరదయ్యపాలెం మండలంలోని రైతులు తమ పొలాలకు అవసరమైన జనుము, జీలుగు(పచ్చి రొట్ట విత్తనాలు) విత్తనాలు 50 శాతం సబ్సిడీతో లభిస్తాయని మండల వ్యవసాయ అధికారి ఖాదర్‌బాషా శుక్రవారం తెలిపారు. మండలం రైతులు స్థానిక రైతు భరోసా కేంద్రాలలో ఈ సబ్సిడీ విత్తనాలు లభిస్తాయని ఏవో తెలిపారు. ఈ విత్తనాలు కావలసిన రైతులు ఆధార్ కార్డు, పన్ బి తో సహా తీసుకొని రైతు భరోసా వ్యవసాయ అధికారుల వద్ద బయోమెట్రిక్ ద్వారా పొందవచ్చునని పేర్కొన్నారు. 10 కేజీలు జనుము, జీలుగు విత్తనాలు పూర్తి ధర రూ.880 ఉండగా 50 శాతం సబ్సిడీతో రూ.440 కే లభిస్తుందని ఏవో పేర్కొన్నారు. ప్రతి రైతు తమ భూమిలో ఈ విత్తనాలను ఉపయోగించుకుని అధిక దిగుబడి పొందాలని రైతులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఏవో ఖాదర్ బాష తెలిపారు.

ఘనంగా సేవ్ ఆక్సిజన్ ఫౌండేషన్ వార్షికోత్సవం

ప్రజాశక్తి-తిరుపతి డెస్క్: ఏర్పేడు మండలం లోని సేవ్ ఆక్సిజన్ ఫౌండేషన్ వార్షికోత్సవం సందర్భంగా కొత్త కాల్వ నుంచి పాపానాయుడుపేట వరకు రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటారు. ఆ సంస్థ వ్యవస్థాపకులు శేషయ్య మాట్లాడుతూ 'సేవ్ ఆక్సిజన్ ఫౌండేషన్' సంస్థ స్థాపించినప్పటి నుండి ఇప్పటి వరకు 6 వేల మొక్కలను ఉచితంగా పంపిణీ చేశామని తెలిపారు. రెండు వేల మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తున్నామని తెలిపారు. ఫౌండేషన్ ప్రారంభించినప్పటి నుండి ప్రకృతిని పెంపొందించడానికి కృషి చేస్తున్న మన సంస్థలోని ప్రతి సభ్యునికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో సేవ్ ఆక్సిజన్ ఫౌండేషన్ తరపున సమిష్టిగా కృషిచేసి వేల మొక్కలకు ప్రాణం పోసి భావితరాలకు ప్రకృతిని కానుకగా ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రామనాథరెడ్డి , లోకేష్, సేవ్ ఆక్సిజన్ ఫౌండేషన్ సభ్యులు , నరేంద్ర ,మౌళి, రాజు, చాన్ బాష, మణి, వినయ్ పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న సేవ్ ఆక్సిజన్ ఫౌండేషన్ ప్రతినిధులు

అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు

- 11 సమస్యాత్మక గ్రామాల గుర్తింపు
- డిఎస్‌పి శ్రీనివాసరావు

ప్రజాశక్తి - పిచ్చాటూరు: ఈ నెల 4వ తేదీ నిర్వహించే ఎన్నికల కౌంటింగ్ ను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా రాజకీయ పార్టీలు సహకరించాలని, అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, ఇప్పటికే ఐదు మండలాల పరిధిలో 11 సమస్యాత్మక గ్రామాలను గుర్తించి నిఘా వుంచామని పుత్తూరు డిఎస్‌పి శ్రీనివాసరావు పేర్కొన్నారు. పిచ్చాటూరు పోలీస్ స్టేషన్‌లో పిచ్చాటూరు, నాగలాపురం, కేవీబీ పురం, నారాయణవనం, వడమాలపేట మండలాలకు చెందిన అఖిలపక్ష నేతలతో ఆయన శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ తమ పరిధిలోని ఈ ఐదు మండలాల్లో మొత్తం 11 సమస్యాత్మక గ్రామాలను గుర్తించామన్నారు. ఈ సమస్యాత్మక గ్రామాలతో పాటు మిగిలిన గ్రామాల్లో సైతం ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఆర్మ్‌డ్ ఫోర్స్, మొబైల్ పార్టీ, స్థానిక పోలీసులతో ముందస్తు చర్యల్లో భాగంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. శనివారం ఎగ్జిట్ పోల్స్ విడుదల నేపథ్యంలో రేపటి నుండి పోలీస్ శాఖ పలు ఆంక్షలు విధించిందన్నారు. ఇందులో భాగంగా పోలీసుల అనుమతి లేకుండా విజయోత్సవ సంబరాలు చేపట్టడం, ర్యాలీలు నిర్వహించడం, బాణాసంచా కాల్చడం, టపాసులు పేల్చడం నిషేధమన్నారు. ఈ నెల 4వ తేదీ ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో నేర ప్రవృత్తి కలిగిన వారిని ఇప్పటికే గుర్తించామన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా అలాంటి వారిని హౌస్ అరెస్ట్, పోలీస్ స్టేషన్ కు తరలించడం వంటి ముందస్తు చర్యలు తీసుకుంటున్నామన్నారు. తమ మండలాల్లో, గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులకు సహకరించాలని అఖిలపక్ష నాయకులను డిఎస్‌పి కోరారు. ఈ సమావేశంలో పుత్తూరు రూరల్ సిఐ భాస్కర్ నాయక్, పిచ్చాటూరు, నాగలాపురం ఎస్‌ఐలు వెంకటేశ్వర్లు, ఓబయ్య, ఐదు మండలాల అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేయిస్తున్న ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు

పొగాకుతో ఆరోగ్యానికి ముప్పు

ప్రజాశక్తి - గూడూరు టౌన్: పొగాకుతో ఆరోగ్యానికి ముప్పు అని ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ షరీనా పేర్కొన్నారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గూడూరు ఏరియా ఆసుపత్రిలో పొగాకు వాడకం వల్ల కలిగే సమస్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పొగాకు వినియోగించడం వల్ల క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధుల బారిన పడి ఎంతో మంది ప్రాణాలను కోల్పోతున్నారన్నారు. పిల్లలు ఆరోగ్యంగా ఉండాలని, శ్వాసకోశ వ్యాధులు, క్యాన్సర్ బారిన పడకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు మధుసూదన్, ప్రియాంక, లలిత, మోహన, గౌరి, లలిత పాల్గొన్నారు.

బుచ్చినాయుడు కండ్రిగ: ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుచ్చినాయుడు కండిగ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ దివాకర్, ఆరోగ్య అధికారి డివిఎ వెంకటేశులు ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, నీర్పాకోట యానాది కాలనీలో పొగాకు వాడకం వల్ల కలిగే అనర్థాలపై ర్యాలీ అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రజలలో ధూమపానం, గుట్కా, పాన్ పరాగ్ వల్ల క్యాన్సర్లు, ఊపిరితిత్తుల సంబంధిత జబ్బులు వచ్చే ప్రమాదం వుందని హెచ్చరించారు. పొగాకు, ధూమపానం వల్ల క్యాన్సర్లు , ఊపిరితిత్తుల వ్యాధులు, గుండె పోటు వంటి దుష్పరిమాణాలు ఏర్పడతాయని ఆరోగ్యాన్ని, జీవితాన్ని దుర్భరం చేస్తుందన్నారు. పక్షవాతం అంధత్వం, నోటిలో చిగురు వాపు, గుండె వ్యాధులు, నెమ్ము, ఆయాసం, రక్తనాళాలు గట్టి పడటం, సంతానోత్పత్తి లేమి, తదితర దుష్పరిణామాలు ఏర్పడతాయని తెలిపారు. దవడ క్యాన్సర్, నోటి క్యాన్సరు వంటి పలు రకాల క్యాన్సర్లు వచ్చే ప్రమాదం వుందని హెచ్చ రించారు. ఈ ధూమ పానాన్ని వదిలివేస్తే ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. పొగాకు, ధూమపానం వంటి వాటికి దూరంగా వుంటామని అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేయిస్తున్న ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు

రామచంద్రాపురం: ప్రజా చైతన్యంతోనే పొగాకు, ధూమ పానం సేవించడాన్ని నిరోధించ వచ్చని సిద్ధార్థ తేజ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్స్ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శిరీషారావు అన్నారు. శనివారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని వెంకట్రామాపురంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో ముఖ్య అతిథి డాక్టర్ శిరీషారావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొగాకు, ధూమపానం సేవించడం వల్ల ఆరోగ్యానికి హానికరం అని తెలిపారు. నేటి సమాజంలో విద్యార్థులు, యువకులు పొగాకు, ధూమ పానం సేవించడానికి బానిసలు కాకుండా ఉండేందుకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నిరంజన్ బాబు మాట్లాడుతూ పొగాకు, ధూమపానం వల్ల క్యాన్సర్, ప్రాణాంతక వ్యాధులు వస్తాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్య సంరక్షణ దృష్టిలో ఉంచుకొని పొగాకు, ధూమపానం అలవాటును ఆపివేయాలన్నారు. అనంతరం సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల నుండి వెంకట్రామాపురం గ్రామంలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సుమలత, ప్రోగ్రామింగ్ కోఆర్డినేటర్ శరవణ, కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్‌పిఎఫ్ పోలీసులపై చర్యలు తీసుకోవాలి

న్యాయం చేయాలని బాధిత ప్రయాణికుడి అభ్యర్థన

ప్రజాశక్తి -పుత్తూరు టౌన్: పుత్తూరు పట్టణంలోని ఆర్‌పిఎఫ్ పోలీసులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారిపై ఉన్నత అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పిఆర్ మండలం గ్రామానికి చెందిన బి కిరణ్ కుమార్ కోరారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడు తూ తాను ప్రతిరోజూ పని నిమిత్తం ట్రైన్లో వెళ్లి వస్తున్నానని ఈ క్రమంలో ఈ నెల 28వ తేదీ ఉదయం వెళ్లడానికి రైల్వే స్టేషన్‌కు ఆలస్యంగా చేరుకున్నానని తెలిపాడు. ఇంతలో ట్రైన్ ప్లాట్ ఫామ్‌పై వుండడంతో సమయం లేక ఆర్‌టిఆర్ ఏపీ జీరో త్రీ ఏపీ 41 45 నంబర్ గల ద్విచక్ర వాహనాన్ని రైల్వే స్టేషన్ ఎదుట పార్క్ చేసి ట్రైన్‌లో వెళ్లి పోయానని తెలిపాడు. దీంతో తన వాహనం నో పార్కింగ్ జోన్‌లో ఉందని పోలీసులు చైన్ సాయంతో తాళం వేశారని తెలిపాడు. రైల్వే స్టేషన్ మాస్టర్‌ను అడగగా ఎస్ఐ, ఏఎస్ ఐ వచ్చి నీకు ఫైల్ వేసి రిసిప్ట్ ఇస్తారని చెప్పి పంపారన్నారు. ఒక గంట తర్వాత స్టేషన్ దగ్గరకు వెళ్లి ఎస్‌ఐను కలవగా ఫైన్ వేసి రిసిప్ట్ ఇస్తే ఫైన్ కట్టి వెళతానని చెప్పానన్నారు. 'నువ్వు నీ వాహనాన్ని నో పార్కింగ్ జోన్‌లో పెట్టి వెళ్లావు..రూ.2వేలు ఇస్తే రిసిప్ట్ లేకుండా నీ బండిని ఇస్తాను.. లేకుంటే ఆధార్ కార్డు ఇస్తే నీపై కేసు పెడతాను..' అని బెదిరించారన్నారు. నో పార్కింగ్ జోన్‌లో పార్క్ చేస్తే 500 రూపాయలు ఫైన్ వేసేలా బోర్డులో వుందని తెలిపారన్నారు. 'నువ్వు ఎవరికి చెబుతావో చెప్పుకో..రూ.2వేలు కడి తేనే వాహనం వదులుతానని, లేదంటే కేసు పెడతానని ఆర్పిఎఫ్ పోలీసులు బెదిరించడంతో రూ.2 వేలు చెల్లించి 'వాహనాన్ని మీరే ఉంచుకోండి..' అని చెప్పి వచ్చేశానని తెలిపాడు. అదే రోజు తాను హైదరాబాద్ వెళ్లాల్సి ఉందని, ఈ స్టేషన్లో జరిగిన సమస్య వల్ల తాను మనస్థాపానికి గురై హైదరాబాద్‌కు వెళ్లలేక పోయానన్నారు. అందువల్ల తనకు 5 లక్షల రూపాయలు నష్టం వాటిల్లిందని చెప్పారు. అందుకు పూర్తి బాధ్యత ఎస్ఐ వహించాలని తెలిపారు. ప్లాట్ ఫామ్ నంబర్ వన్‌పై టి ఎన్ 18 వి 88 98 నెంబరు గల రాయల్ ఎన్ఫీల్డ్ బండి రిష్టిక్టెడ్ ఏరియాలో పార్కు చేసిందని తెలిపాడు. దీనిపై చర్యలు తీసుకోరా? అని ప్రశ్నించాడు. తనలాంటి ఎంతో మంది ప్రయాణికులపై దురుసుగా ప్రవర్తిస్తున్న ఆర్పిఎఫ్ పోలీసులపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరారు.

ద్విచక్ర వాహనలకు తాళాలు వేసిన రైల్వే పోలీసులు

క్రైం న్యూస్

పోలీసులకు పట్టుబడ్డ నిందితుడు

15 కేజీల గంజాయి పట్టివేత

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గంజాయిని అక్రమంగా తరలిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసిన సంఘటన స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ సమీపంలోని వినాయకుని గుడి వద్ద శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్ ఈబి కార్యాలయంలో ఎస్ఈబి సిఐ రమేష్ శుక్రవారో విలేకరులకు వివరాలు వెల్లడించారు. తెలంగాణకి చెందిన పాపన్న గంజాయిని చెన్నై కి తీసుకొని వెళ్తుండగా మార్గ మధ్యంలో గూడూరు ఆర్టీసి సమీపంలోని వినాయకుని గుడి దగ్గర అనుమానాస్పదంగా తిరుగుతుండగా సాధారణ తనిఖీల్లో భాగంగా అరెస్ట్ చేశామన్నారు. అతని వద్ద 15 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేశామన్నారు . దీని విలువ సుమారు 75 వేల రూపాయలు ఉంటుందన్నారు. గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అతడిని పట్టుకున్న వారిలో సిబ్బంది మోసెస్, కిరణ్ సింగ్, ప్రసాద్, కృష్ణయ్య, గౌస్ భాషా, ఆనంద్ బాబూ, రవి పాల్గొన్నారని తెలిపారు.

వివాహిత అనుమానాస్పద మృతి కేసు నమోదు

శ్మశాన స్థలంలో మృతదేహాన్ని వెలికి తీస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-వరదయ్యపాళెం: మండలంలో వివాహిత గురువారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. దీనిపై పోలీసులు సుమోట కేసుగా నమోదు చేశారు. శుక్రవారం సీఐ దివాకర్ రెడ్డి వరదయ్యపాళెంకు చేరుకున్నారు. ఖనన స్థలంలోనే మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. కేసు దర్యాప్తు ప్రారంభించారు. వరదయ్యపాళెం పంచాయతీ గోపాల రావు కాలనీలో ఉంటున్న భార్యాభర్తలు ఫాజిల్, సుమీయా మధ్య కుటుంబ కలహాల నేపథ్యంలో సుమీయా మృతి చెందింది. సుమీయా కుటుంబ సభ్యులు తీవ్ర ఆగ్రహంతో ఫాజిల్ పై దాడి చేసిన విషయం తెలిసిందే. దీనిపై పత్రికలో వచ్చిన కథనం మేరకు పోలీసులు విచారణ చేపట్టి శుక్రవారం కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా సీఐ దివాకర్‌రెడ్డి నిందితుడు పాజిల్, అతని కుటుంబ సభ్యులు, మృతురాలు సుమీయా కుటుంబ సభ్యులతో వేర్వేరుగా విచారణ చేపట్టారు. సుమీయా మృతదేహాన్ని పూడ్చిన స్థలంలోనే మృతదేహాన్ని తవ్వి వెలికితీసి వైద్యాధికారి ఆధ్వర్యంలో పోస్టుమార్టం, సీఐ ఆధ్వర్యంలో శవ పంచనామా నిర్వహించారు. పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాత దర్యాప్తు పూర్తిచేసి వాస్తవాలను వెల్లడిస్తామని సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు ఉదయ భారతి, ఏఎస్ఐ షణ్ముగం పాల్గొన్నారు.

టాస్క్ ఫోర్సు కార్యాలయ ఆవరణలో అగ్నిప్రమాదం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి నగర పరిధిలోని కపిలతీర్థం వద్ద టాస్క్ ఫోర్స్ కార్యాలయం ఆవరణ సమీపంలోని అటవీ ప్రాంతంలో శుక్రవారం సాయంత్రం ఒక్కసారిగా అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. దీన్ని గమనించిన టాస్క్ ఫోర్స్ సిబ్బంది ఉన్నతాధికారులకు, అగ్నిమాపక దళానికి సమాచారం అందించారు. అగ్నిమాపక దళ సిబ్బంది ఘటన ప్రదేశానికి చేరుకొని వెంటనే మంటలను ఆర్పి వేశారు. ఈ అగ్ని ప్రమాదం ఘటనలో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని టాస్క్ ఫోర్స్ అధికారులు స్పష్టం చేశారు. కాగా అగ్ని ప్రమాదానికి గుర్తు తెలియని వ్యక్తులు ఎవరైనా మంట వేశారా? అనే విషయంపై అధికారులు ఓ నిర్ధారణకు వచ్చినట్లు తెలుస్తోంది.
ఫోటో: మంటలు ఆర్పుతున్న అగ్నిమాపక దళ సిబ్బంది.

ఓజిలి: మండల కేంద్రమైన ఓజిలిలో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. సకాలంలో స్పందించడంతో తృటిలో పెను ప్రమాదం తప్పింది. శుక్రవారం ఓజిలి వెలుగు కార్యాలయం సమీపంలో ఎవరో గుర్తు తెలియని ఆకతాయిలు పక్కనున్న చెత్తలో నిప్పు వేయడంతో క్షణాలలో ఆ ప్రాంతమంతా మంటలు వ్యాపించాయి. సమీపంలోనే ఎన్ఎస్ఆర్ నగర్ లో ఇటీవల కొట్టి వేసిన కర్ర తుమ్మ చెట్ల చెత్తకు ఈ మంటలు వ్యాపించి పెద్ద ఎత్తున మంటలు ఏర్పడ్డాయి. సమీపంలో ఉన్న నిమ్మ తోటకు మంటలు వ్యాపించడంతో అప్రమత్తమైన ఆ తోట యజమాని లోకేష్ , స్థానిక యువత మోటారు వేసి నీటితో మంటలు వ్యాపించకుండా మంటలను అదుపు చేశారు. ఈ మంటలు పెద్ద ఎత్తున వ్యాపించి వుంటే ఎన్ఎస్ఆర్ కాలనీ సమీపంలో ఉన్న గడ్డి వామిలు, పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న చెట్లు మొత్తం అగ్నికి ఆహుతి అయ్యేవి. అగ్ని ప్రమాదం విషయం నాయుడుపేట అగ్నిమాపక సిబ్బందికి తెలియడంతో స్టేషన్ సిబ్బంది శ్యాంబాబు, స్టేషన్ ఫైర్ ఆఫీసర్, ఎల్ఎఫ్ ఎంసి బాబు, ఎఫ్ఎం లు సుబ్రహ్మణ్యం, రవీంద్ర రెడ్డి, డివోపి బాలాజీ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకురావడంతో ప్రమాదం తప్పింది.

అవాంఛనీయ సంఘటనలకు చోటు లేదు: ఎస్ఐ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ ముగిసిన నేపథ్యంలో నేడు ఎగ్జిట్ పోల్స్ విడుదల కానున్నాయని, దీంతో ముందస్తుగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని తొట్టంబేడు ఎస్ఐ రాఘవేంద్ర తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ డీఎస్పీ ఉమామహేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలో ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులను సిద్ధం చేశామన్నారు. 144 సెక్షన్ అమల్లో ఉన్నందున ఐదుగురు కంటే ఎక్కువ మంది గుమి కూడి ఉండరాదనీ, ఒక పార్టీని కించపరిచే విధంగా మరో పార్టీ నాయకులు మాట్లాడడం, వివాదాలు సృష్టించుకోవడం, టపాకాయలు కాల్చడం తదితర కార్యక్రమాలు చేయరాదన్నారు. విజయోత్సవ ర్యాలీ లు కూడా నిషేధం అని పేర్కొన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

డంపింగ్ యార్డుల్లో ఇసుకను స్వాధీనం చేసుకోవాలి

- ఎమ్మెల్యే అభ్యర్థి కోనేటి ఆదిమూలం

ప్రజాశక్తి- తిరుపతి డెస్క్: డంపింగ్ యార్డుల్లోని ఇసుక నిల్వలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని సత్యవేడు టీడీపీ కూటమి అభ్యర్థి, ఎమ్మెల్యే ఆదిమూలం పేర్కొన్నారు. నారాయణవనంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఇసుక తవ్వకాలు చేపట్టకూడదని సుప్రీంకోర్టు ఆదేశాలిచ్చినా నియోజకవర్గంలో దోపిడి దారుల ముఠా ఇసుకను యథేచ్ఛగా తమిళనాడుకు తరలించి అమ్ముకుంటున్నారని ఆరోపించారు. నియోజక వర్గంలో జరుగుతున్న ఇసుక, గ్రావెల్, అక్రమ రవాణాపై గతంలో పలుమార్లు ఆశాఖ మంత్రికి, జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. ప్రస్తుతం సుప్రీం కోర్టు ఆదేశాలిచ్చిన నేపథ్యంలో నియోజకవర్గంలో ఉన్న స్టాక్‌పాయింట్లలోని ఇసుకను స్వాధీనం చేసుకుని, న్యాయస్థానం ఆదేశాలకు న్యాయం చేయాలని ఆయన కోరారు. ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నా లెక్క చేయకుండా రాత్రి పగలు తేడా లేకుండా డంపింగ్ యార్డుల్లోని ఇసుకను తరలిస్తున్నారని మండిపడ్డారు. రెవెన్యూ శాఖాధికారులు తక్షణం స్పందించి ఇసుకను స్వాధీనం చేసుకోవాలన్నారు. కౌంటింగ్ కేంద్రంలో రూల్స్ ప్రకారం కాకుండా గొడవలా పాల్పడే వారే ఏజెంట్లుగా కూర్చోవాలని అర్థం వచ్చేలా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డికి ఎన్నికల కమిషన్ నోటీసులు ఇచ్చి విచారించాలని డిమాండ్ చేశారు. ప్రశాంతమైన సత్యవేడు నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు పెత్తందారు పెద్దిరెడ్డి మద్యం, డబ్బును విచ్చల విడిగా పంపిణీ చేశారని విమర్శించారు. పల్లెల్లో ప్రశాంతతను చెడగొట్టేలా గ్రామాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నాలు కూడా చేశారని ఆరోపించారు. అయితే ఓటర్లు న్యాయం, ధర్మంవైపే నిలబడ్డారని తెలిపారు. వైసీపీ ఎన్ని కుయుక్తులు పన్నిన ఈ నెల నాలుగున జరిగే ఓట్ల లెక్కింపులో తొలిరౌండ్ నుంచి టీడీపీ ప్రభంజనం మొదలు కానుందని వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపి విజయాన్ని ఆపలేరు..

- చంద్రగిరిలో నానిదే గెలుపు
- టిడిపి మండల మాజీ అధ్యక్షులు లీలా మోహన్ నాయుడు

ప్రజాశక్తి -రామచంద్రాపురం: రాష్ట్రంలో టిడిపి విజయాన్ని ఎవ్వరూ ఆపలేరని, విజయ కేతనం ఖాయమని మండల టిడిపి మాజీ అధ్యక్షుడు ఆరి లీలా మోహన్ నాయుడు అన్నారు. రఘునాథ రిసార్ట్స్‌లో చంద్రగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానిని ఆయన శుక్రవారం కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రగిరి నియోజక వర్గంలో 25 సంవత్సరాల తర్వాత టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి వెంకట మణి ప్రసాద్ (నాని) 25 వేల ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించి చంద్రగిరి కోటపై టిడిపి జెండాను ఎగరవేయడం తథ్యం అన్నారు. ఈ నెల 4వ తేదీ ఓట్ల లెక్కింపులో ప్రతి రౌండ్‌లో నాని మెజారిటీ ఓట్లు సాధిస్తారన్నా రు. రాష్ట్రంలో 140- 150 నియోజక వర్గాల్లో టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థులు ఘనవిజయం సాధిస్తారన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యి రాష్ట్ర ప్రజలకు సుప్రపాలన, రాష్ట్ర అభివృద్ధిని సాధిస్తారని జోస్యం చెప్పారు. చంద్రగిరి నియోజకవర్గంలో వైసిపి ఘోర పరాజయం చెందుతుందనే ఉద్దేశంతోనే వైసీపీ నాయకులు హింసాత్మక దాడులకు పాల్పడ్డారని, టిడిపి నాయకులపై తప్పుడు కేసులు బనాయించారని విమర్శించారు. రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చంద్రగిరిలో వైసీపీ నాయకుల భూ కబ్జాలు, అవినీతి అక్రమాలు, ఇసుక మాఫియాలపై విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో టి చిరంజీవి రెడ్డి, కే సోమశేఖర్ శెట్టి, అప్పిలి బాలకృష్ణ రాయల్, గోపి, సురేష్ రాయల్, కృష్ణారెడ్డి , సుబ్రహ్మణ్యం, గంగయ్య పాల్గొన్నారు.

పులివర్తి నానిని పరామర్శిస్తున్న ఆరి లీలామోహన్ నాయుడు, చిరంజీవిరెడ్డి

నర్సులు సేవా భావంతో మంచి పేరు తెచ్చుకోవాలి

కెకెసి కళాశాల ఛైర్మన్ కె కుప్పయ్య శెట్టి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : నర్సులు సేవా భావంతో పనిచేసి సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలి కెకెసి కళాశాల ఛైర్మన్ కె కుప్పయ్య శెట్టి, వైస్ ఛైర్మన్ కె నరసింహారావు పేర్కొన్నారు. పుత్తూరు రూరల్ మండలం లోని పరమేశ్వర మంగళం పంచాయతీలోని కెకెసి నర్సింగ్ కాలేజీ విద్యార్థులు చదువు పూర్తయిన వారికి వీడ్కోలు, మొదటి సంవత్సరం విద్యార్థులకు ప్రవేశ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ రాధమ్మ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కె కుప్పయ్యశెట్టి, కె నరసింహారావులు మాట్లాడుతూ వైద్యుల చికిత్స తరువాత స్వస్థత చేకూర్చడం నర్సుల సేవలపైనే ఆధారపడి ఉంటుందన్నారు. నర్సులు సేవా భావంతో పనిచేసి భావితరాలకు మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు పట్టాలు అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ యు జ్యోతి రాణి, డాక్టర్ శరవణ, డాక్టర్ మహేంద్ర, డాక్టర్ రాజేంద్రప్రసాద్, సలహాదారులు దామోదరం, కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

కెకెసి నర్సింగ్ కళాశాల విద్యార్థినుల వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న అతిథులు

ఉద్యోగులకు ఘన సన్మానం

రాఘవ రెడ్డి దంపతులను సన్మానిస్తున్న ఆస్పత్రి సిబ్బంది

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు ప్రభుత్వ హోమి యో వైద్యశాలలో ఫార్మసిస్ట్ గా పని చేస్తూ ఉద్యోగ విరమణ చేసిన రాఘవ రెడ్డిని ఘనంగా సన్మా నించారు. ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి ఆవర ణలో వైద్యులు శుక్రవారం శాలువా కప్పి, పూల మాలవేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సూపరింటెం డెంట్ డాక్టర్ షరీనా మాట్లాడుతూ విధుల్లో అంకిత భావంతో పని చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హోమియో వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ నాన్సీగ్రేస్, వైద్యులు డాక్టర్ కృష్ణారెడ్డి, డాక్టర్ లహరి, డాక్టర్ మధుసూదన్ రావు, డాక్టర్ గురవయ్య పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్ : ఆర్‌టిసి డిపోలో కండక్టర్‌గా 26 సంవ త్సరాలు పనిచేసి శనివారం ఉద్యోగ విరమణ పొందిన తాతిరెడ్డి ఇరగమ రెడ్డిని పుత్తూరు మండల విద్యాశాఖ అధికారులు తిరుమల రాజు, బాలసుబ్రహ్మణ్యం, ఆర్టీసీ అసిస్టెంట్ డిపో మేనేజర్ మంగమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి తిరుమల్ రాజు మాట్లాడుతూ విధి నిర్వహణలో నిజాయతీగా పని చేశారని కొనియాడారు. మిస్ ఇండియా ఐకాన్ దివ-2023 విన్నర్ సి భావన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉద్యోగంలో చేరకముందు ఇరగమ రెడ్డి గ్రామీణ ప్రాంతమైన తన సొంత ఊరు బ్రాహ్మణపల్లిలో పలువురు పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించడంతో పాటు పలువురు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంలో విశేషమైన కృషి చేశారని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు డిపో అసిస్టెంట్ మేనేజర్ మంగమ్మ, రాష్ట్ర అధ్యక్షుడు చల్లా చంద్రయ్య , రాష్ట్ర ఉపాధ్యక్షులు అర్జునయ్య, రీజినల్ ప్రసిడెంట్ జీవి ముని, రీజనల్ సెక్రటరీ నరసింహులు, పెనగలూరు ఎంఈఓ -1 ,ఎం గిరివర దయ్య, కేశవు లు రెడ్డి డిగ్రీ కళా శాల అధ్యాపకు లు టి నిర్మ ల, స్కూలు అసి స్టెంట్, పుత్తూరు ఆర్టీసీ డిపో కండక్టర్లు, డ్రైవర్లు, సిబ్బంది హాజ రై టి ఇరగ మరెడ్డిని ఘనంగా సన్మా నిం చారు.

దొరవారిసత్రం : వైద్య ఆరోగ్యశాఖలో ఉత్తమ సేవలందించి 35 ఏళ్లపాటు పూర్తి సర్వీసులో కొనసాగి నిస్వార్థంగా ఉద్యోగ విరమణ అవుతున్న దొరవారిసత్రం పిహెచ్‌సి ఆశ నోడల్ ఆఫీసర్, పిహెచ్ఎన్ పద్మావతి దూరం కావడం ఎంతో బాధాకరమని వైద్యాధికారిణి చంద్రకళ అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆమె ఉద్యోగ విరమణను పిహెచ్‌సి వైద్యులు, సిబ్బంది శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పిహెచ్‌సిలో పని చేస్తున్న ఎంఎల్ హెచ్ పి, ఏఎన్ఎం, హెల్త్ అసిస్టెంట్, ఆశ కార్యకర్తలు ఆమె సిబ్బందితో మెలిగిన పని తీరులో నిబద్ధత, అధికారి అని భావన లేకుండా అందరితో కలిసి మెలసి పనిచేసిన సంఘటనలను గుర్తు చేసుకున్నారు. మంచి అధికారిగా ఆరోగ్య సిబ్బందికి తెలియని విషయాలు తెలుపుతూ సిబ్బందికి చేదోడు వాదోడుగా నిలిచిన సందర్భాలను వివరించారు. అందరూ శాలువాలుతో సన్మానించారు. సన్మాన గ్రహీత కుటుంబ సభ్యులైన ఆమె భర్త ముని కుమార్, తల్లి బత్తెమ్మ, కుమారుడు యశ్వంత్, కుమార్తె తేజస్విని, అల్లుడు వినోద్ కుమార్, తమ్ముడు వెంకటేష్ శేషయ్యలు అభిమానంతో శాలువా, పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఓజిలి డాక్టర్స్ హిమజ, డేనియల్, మల్లం వైద్యాధికారి చందన ప్రియ, సిహెచ్‌ఓ సంపూర్ణమ్మ,హెచ్ వి మైథిలి, ఆప్తమాలజిస్ట్ లలిత్ కుమార్, మలేరియా సభ్యులు ఆఫీసర్ రమేష్ బాబు, సీనియర్ అసిస్టెంట్ గిరిబాబు హాజరై వీడ్కోలు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

తిరుపతి టాస్క్‌ఫోర్సు కార్యాలయంలో రవిశంకర్‌కు సన్మానం

తిరుపతి(మంగళం): తిరుపతి టాస్క్ ఫోర్స్ కార్యాలయంలో అకౌంట్స్ ఆఫీసర్ గా విధులు నిర్వహించే ఎన్ రవిశంకర్ శుక్రవారం ఉద్యోగ విరమణ చేశారు. టాస్క్ ఫోర్స్ కార్యాలయ ఆవరణలో ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ముఖ్య అతిథిగా డిఎస్పి చెంచు బాబు హాజరై రవిశంకర్ దంపతులను శాలువాతో సత్కరించి, శేష జీవితం ఆరోగ్య వంతంగా సాగాలని ఆకాంక్షించారు. విధి నిర్వహణలో రవిశంకర్ అంకిత భావంతో పనిచేస్తూ సహ ఉద్యోగులకు ఆదర్శప్రాయుడిగా నిలిచారన్నారు. రవిశంకర్‌కు జ్ఞాపికను అందించి సాధర వీడ్కోలు పలికారు. ఈకార్యక్రమంలో ఏసిఎఫ్ శ్రీనివాస్, ఎఫ్ఆర్వోలు, ఆర్ఎస్ఐలు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి: గ్రామ రెవెన్యూ అధికారి వెంకటాచలపతి సేవలు ఆదర్శనీయమని శ్రీకాళహస్తి తహశీల్దారు జనార్ధనరాజు అన్నారు. శ్రీకాళహస్తి మండలంలో వీఆర్వోగా పని చేస్తున్న వెంకటాచలపతి శుక్రవారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా వెంకటాచలపతికి శ్రీకాళహస్తి తహశీల్దారు కార్యాలయం వద్ద సన్మానం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథి తహశీల్దారు జనార్ధనరాజు మాట్లాడుతూ వెంకటాచలపతి వీఆర్వోగా కేవీబీపురం, శ్రీకాళహస్తి మండలాల్లో అనేక సేవలు అందించారన్నారు. విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేసి అందరి మన్ననలు పొందారన్నారు. ఇదే తరహాలో ప్రతి ఒక్కరూ పని చేయాలని జనార్ధనరాజు ఆకాంక్షించారు. కాగా ప్రముఖ సంఘ సేవకులు కలవగుంట భరత్ రెడ్డి ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, తహశీల్దారు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్ : ఎన్నో వేలమంది విద్యార్థిని విద్యార్థులకు వెలుగు నింపిన గొప్ప వ్యక్తి డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి అని తిరుపతి వెంకటేశ్వర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఉద్యోగ విరమణ సన్మాన సభ నిర్వహించారు. ముఖ్య అతిథి తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ శ్రీనివాసులు రెడ్డి గణిత బోధనలో 32 సంవత్సరాలు అనుభవం, ప్రిన్సిపాల్ గా రెండు సంవత్సరాలు. ఎంతోమంది విద్యార్థులకు వెలుగు నింపిన వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి విద్యాశాఖ అధికారి భాస్కర్ రెడ్డి, చిత్తూరు జిల్లా వివిధ కళాశాల ప్రిన్సిపాళ్లు, కళాశాల సీనియర్ అధ్యాపకులు, కోటేశ్వరయ్య, వీరయ్య, వసంత్ కుమార్, కోటేశ్వరరావు, పి నర్సింహులు, కృష్ణయ్య, సుజన, శ్రీదేవి, జూనియర్ విద్యార్థులు రాష్ట్ర సంఘం అధ్యక్షులు రవికుమార్ పాల్గొన్నారు.

తిరుపతి ఏపీ ఎస్‌పి డిసిఎల్ కార్యాలయంలో సమావేశం

తిరుపతి: ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో వినియోగదారులకు మెరుగైన సేవలందిస్తూ చీఫ్ జనరల్ మేనేజర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా ఉద్యోగ విరమణ చేస్తున్న డి. వెంకటాచలపతి, కె గురవయ్య, పివి లక్ష్మీప్రసాద్ ల సేవలు అమూల్యమైనవని ఏపీ ఎస్పీడీసీఎల్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు పేర్కొన్నారు. ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలోని అనెక్స్ బిల్డింగ్ సమావేశ మందిరంలో శుక్రవారం ఉద్యోగ విరమణ సన్మాన సభను ఘనంగా నిర్వహించారు. ఉద్యోగ విరమణ అధికారులకు రాష్ట్ర ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం, జ్ఞాపికలను బహూకరించి దుశ్శాలువాలతో సన్మానించారు. సిఎండి కె. సంతోష రావు, పూర్వ సిఎండి పి. గోపాల్ రెడ్డిలు మాట్లాడుతూ ఏపీఎస్పీడీసీఎల్ లో వివిధ హోదాల్లో వారు వినియోగ దారులకు అందించిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ సందర్భంగా వారిని సంస్థ అధికారులు, సిబ్బంది పుష్పగుచ్చాలు, దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) కె. శివప్రసాద్ రెడ్డి, డైరెక్టర్, ఫైనాన్స్ (ఎఫ్‌పిసి) వై. లక్ష్మీ నరసయ్య, ఫైనాన్షియల్ కన్సల్టెంట్ వి ఎన్ బాబు, చీఫ్ జనరల్ మేనేజర్లు జె. రమణా దేవి పాల్గొన్నారు.